క్లుప్తంగా

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ



నిజాంసాగర్: మండల కేంద్రమైన జుక్కల్‌లో ఆరెకటిక సంఘ భవన నిర్మాణానికి బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు నీలుపటేల్ భూమి పూజ చేశారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హన్మంత్‌సింధే రూ. 5 లక్షలు మంజూరు చేశారు.సొసైటీ చైర్మన్ శివానందర్, సర్పంచ్ రాములుసేట్, ఉప సర్పంచ్ బానుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో దెబ్బతిన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఫిర్యాదులపై విచారించి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించినట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



భిక్కనూరు:మండలంలోని కాచాపూర్ గ్రామంలోని నిరుపేద వృద్ధ దంపతులు గాస్మియా, ప్యారబీలు అనారోగ్యంతో బాధపడుతూ తినడానికి సరుకులు లేకపోవడంతో సంగమేశ్వర్ గ్రామానికి చెందిన విద్యుత్ ఉద్యోగి రమేశ్ స్పందించి వారికి అవసరమైన సరుకులు కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు రమేశ్‌ను అభినందించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

గాంధారి: ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్ బుధవారం గాంధారి గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయితీ పాలక వర్గం, పారిశుధ్య కార్మికులకు సూచనలు చేశారు.

సదాశివనగర్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సదాశివనగర్‌లో పారిశుధ్య వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: గోపాల్‌పేటలో చేపట్టిన పారిశుధ్య పనులను ఎంపీవో శ్రీనివాస్ పరిశీలించారు. వారోత్సవాలలో భాగంగా రోజువారీ కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు.

పెద్దకొడప్‌గల్: పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవో సూర్యకాంత్ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని కాటేపల్లిలో పారిశుధ్య పనులు చేపట్టారు.

సిద్ధరామేశ్వరాలయంలో ఘనంగా హోమం



భిక్కనూరు: ప్రపంచ శాంతి, ఆరోగ్య పరిరక్షణ కోసం భిక్కనూరు శ్రీ సిద్ధరామేశ్వరాలయంలో బుధవారం గణపతి హోమం, నవగ్రహ చండీ హోమం, మృత్యుంజయ హోమం, సంజీవని హోమం, సఖ్యత హోమం బుధవారం హైకోర్టు న్యాయవాది పెద్దబచ్చగారి రాంరెడ్డి సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పునర్ నిర్మాణకమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి, సర్పంచ్ తున్కి వేణు, ఈవో శ్రీధర్, సదాశివ మహంత్ పాల్గొన్నారు.

20 నుంచి ఎల్లమ్మ ఉత్సవాలు

నిజాంసాగర్: మండలంలోని జక్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి సంబంధించిన పోస్టర్లను జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అవిష్కరించారు. ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రామాగౌడ్, జగన్‌గౌడ్, అంజాగౌడ్, బొర్ర నరేష్ తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణతో మహర్దశ

- మాచారెడ్డి మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డు
- డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనుల వేగవంతం



కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

మాచారెడ్డి : కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కూడలి అయిన మాచారెడ్డిలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. రూ.14 కోట్లతో నాలుగు వరుసల రోడ్డు, డివైడర్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టారు. దీంతో మాచారెడ్డి మండల కేంద్రానికి కొత్త శోభ సంతరించుకోనుంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి పోలీసు స్టేషన్, మండల పరిషత్ కార్యాలయాల మీదుగా మాచారెడ్డి చౌరస్తా నుంచి గన్‌పూర్(ఎం) గ్రామ స్టేజీ వరకు 2 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గతంలో ఇరుకైన రోడ్డుతో తరచుగా ప్రమాదాలు జరుగుతుండేవి. ఇటీవల ఓ జంట ద్విచక్ర వాహనంపై వస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్క పొలాల్లో పడి గాయాలపాలయ్యారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశాలున్నాయి. వ్యాపార కేంద్రంగా మాచారెడ్డి మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొంటున్నారు. అయితే రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదు. దీంతో డ్రైనేజీ సమస్య ఎప్పటిలాగే ఇబ్బందికరంగా మారనుంది.

రూపు రేఖలు మారనున్నాయి



నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ నిధులు మంజూరు చేయించారు. పనులు పూర్తయితే మాచారెడ్డితో పాటుగజ్యానాయక్ తండా, గన్‌పూర్(ఎం) గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి.

–అంజీనాయక్, సర్పంచ్, గజ్యానాయక్ తండా

వేగంగా అభివృద్ధికి అవకాశం



ఎన్నో ఏళ్లుగా ఎదిరిచూస్తున్న కల నెరవేరనుంది. రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం సంతోషకరం. అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రోడ్డు విస్తరణకు కృషి చేసిన ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ నర్సింగరావ్‌కు కృతజ్ఞతలు.

–ఏనుగు దయాకర్‌రావ్, గన్‌పూర్ (ఎం) గ్రామం

ఎన్నో ఏళ్ల కల



రోడ్డు నాలుగు లేన్లుగా మార్చాలని ఎన్నో ఏళ్లుగా ఎదిరిచూశాం. రోడ్డు విస్తరణతో ఇప్పుడు ఆ కల నెరవేరనుంది. ప్రధాన రోడ్డు మీద నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. రోడ్డు ప్రమాదాలూ తగ్గే అవకాశం ఉంది.

–రావుల వినోద, ఎంపీటీసీ సభ్యురాలు, మాచారెడ్డి

ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి



వజ్జపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

సదాశివనగర్: దొరలు, దేశ్‌ముఖ్‌ల నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ సూచించారు. బుధవారం మండలంలోని వజ్జపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన కులాల అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత ఐలమ్మదేనని గుర్తు చేశారు. నాటి కాలంలో దొరల మీద తిరుగుబాటు చేసిన వీరవనిత అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కుల మతాలకతీతంగా అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అందరికి సమన్యాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం నర్సయ్య, ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ లక్ష్మి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, మండల అధ్యక్షుడు తిమ్మజాడ రాజన్న, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీపీ గైని అనసూయ, జడ్పీటీసీ కమిలి నర్సింలు, ఎంపీటీసీ రాంచందర్ రావు, ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి, వైస్ చైర్మన్ రాజేందర్, డైరెక్టర్ రామారావు, నాయకులు శ్రీనివాస్ నాయక్, పొన్న పెద్ద నర్సయ్య, శంకర్, గుడ్ల శ్రీకాంత్ రావు, మోతె రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

పొలాలకు రోడ్డు



శెట్పల్లిలో పనులు ప్రారంభిస్తున్న శ్రీనివాస్

లింగంపేట: మండలంలోని శెట్పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం నుంచి పెద్దవాగు వరకు ఉన్న పంట చేనులకు మొరం రోడ్డు పనులు బుధవారం సింగిల్ విండో డైరెక్టర్ అట్టెం శ్రీనివాస్ ప్రారంభించారు. రైతుల సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంగారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలి

సదాశివనగర్: మండల కేంద్రమైన సదాశివనగర్ 44వ జాతీయ రహదారి సాంచెపీర్ల దర్గా వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు బుధవారం ఎంపీ బీబీ పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే

బిచ్కుంద: ఈ నెల 25న బిచ్కుంద మార్కెట్ యార్డులో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే సూచించారు. బుధవారం బిచ్కుందలో ఆయన జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం నిర్వహించనున్న జాబ్‌మేళాలో 50 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారందరూ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని తెలిపారు. ఎంపీపీ అశోక్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, సొసైటీ చైర్మన్ బాలు, బీఆర్ఎస్ నాయకులు నాల్చర్ రాజు, వెంకట్‌రావు, శేక్ పాషా, రాజు పాల్గొన్నారు.

మరింత కష్టపడి చదవాలి



పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డీఈవో రాజు



వైష్ణవికి జ్ఞాపికను అందజేస్తున్న అదనపు కలెక్టర్

కామారెడ్డి టౌన్/భిక్కనూరు /లింగంపేట: ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను బుధవారం కలెక్టరేట్‌లో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భిక్కనూరు మండలం జంగంపల్లికి చెందిన వైష్ణవి, లింగంపేటకు చెందిన సాయిశ్రీతేజలను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్, డీఈవో రాజు, ఏసీజీఈ నీలలింగం, పరీక్షల డైరెక్టర్ నీలం లింగం, హెచ్ఎం లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



సాయిశ్రీతేజకు జ్ఞాపికను ఇస్తున్న అదనపు కలెక్టర్



రంగవైష్ణవికి జ్ఞాపికను అందజేస్తున్న డీఈవో

యాత్రను విజయవంతం చేయాలి



కాంగ్రెస్ కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ఎల్లారెడ్డి ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి

లింగంపేట: యూత్ జోడో, బూత్ జోడో యాత్రలో ప్రతి కార్యకర్త పాల్గొనాలని ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఒడ్డెపల్లి సుభాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. లింగంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాత్రకు సంబంధించి నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. 20లోగా బూత్‌ల వారీగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్డులను పలువురి నాయకులకు ఆయన అందజేశారు.

సేవ్ కాచాపూర్

భిక్కనూరు: ఎంఎస్ఎన్ కెమికల్ ఫ్యాక్టరీ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, వాటికి నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్ గ్రామంలో చేపట్టిన నిరసన దీక్షలు 23 రోజులకు చేరుకున్నాయి. సేవ్ కాచాపూర్ పేరిట ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు ఆందోళనకారులు వెల్లడించారు. భిక్షపతి, పబ్బతి రాములు, సిద్ధగౌడ్ తదితరులు దీక్షలో కూర్చొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు



దోమకొండలో విజేతలకు జ్ఞాపికను అందజేస్తున్న జెడ్పీటీసీ హన్మాండ్లు, తహసీల్దార్, ఎంపీడీవో



భిక్కనూరులో..



రాజంపేటలో..

- ప్రతిభ చూపిన క్రీడాకారులకు బహుమతులు అందజేత

సాక్షి, నెట్‌వర్క్: మూడు రోజుల పాటు నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. విజేతలకు ప్రజాప్రతినిధులు, అధికారులు బహుమతులు అందజేశారు. దోమకొండలో ఎంపీపీ కానుగంటి శారద, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, సర్పంచ్‌లు నల్లపు అంజలి, సాయిలు, బురాని సమత, సొసైటి చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఎస్సై సుధాకర్, పీడీ నర్సింహారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. పెద్దకొడప్‌గల్‌లో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో రాణి, ఎంపీవో సూర్యకాంత్, నిజాంసాగర్‌లో ఎంపీడీవో నాగేశ్వర్, కార్యదర్శి గంగారాం, పీఈటి వెంకట్, గాంధారిలో ఎంపీపీ రాధాబలరామ్ నాయక్, జెడ్పీటీసీ సభ్యుడు శంకర్ నాయక్, తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో సతీష్ ప్రిన్సిపాల్ అమర్ సింగ్, ఎంపీవో రాజ్‌కిరణ్ రెడ్డి, సదాశివనగర్‌లో ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీవో సురేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్ బహుమతులు పంపిణీ చేశారు. బిచ్కుందలో ఎంపీపీ అశోక్ ఎంపీడీవో ఆనంద్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్ పటేల్, ఎంపీవో మహిబూబ్, ఎంఈవో రాములు, బీర్కూర్‌లో ఎంపీపీ రఘు, ఏఎంసీ చైర్మన్ అశోక్, ఎంపీడీవో భానుప్రకాష్, సర్పంచులు కృష్ణరెడ్డి, రమేశ్, రాజంపేటలో తహసీల్దార్ శాంత, ఎంపీడీవో బాలకిషన్, జెడ్పీటీసీ కొండహన్మండ్లు, ఎంపీఓ రఘురాం, పీఈటీలు లింగం, సరిత, శైలజ, అరుణ, శ్రీనివాస్ , నాగిరెడ్డిపేటలో ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు, సర్పంచ్ సునీతరెడ్డి, గోపాల్‌పేట సర్పంచ్ వంజరి సునీత, పీఈటీలు సభాత్‌క్రిష్ణ, సప్న, ప్రవీణ్, ఇమ్రాన్, తాడ్వాయిలో వైస్ ఎంపీపీ నర్సిములు, ఎంపీడీవో రాజ్‌వీర్, సర్పంచ్ సంజీవులు పీడీ హీరాలాల్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా భిక్కనూరులో ఎంపీపీ గాలిరెడ్డి, ఎంపీడీవో అనంత్‌రావు, ఏపీఎం ప్రవీన్‌కుమార్, జెడ్పీటీసీ పద్మనాగభూషణంగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, హెచ్ఎం శ్రీనాథ్, పీడీ హన్మంత్‌రెడ్డి, మద్నూర్‌లో ఎంపీపీ లక్ష్మీబాయి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దరాస్‌వార్ సురేష్, ఎంపీడీవో రవీశ్వర్‌గౌడ్, మేనూర్ సర్పంచ్ విఠల్‌గురుజీ, చిన్న శక్కర్గా సర్పంచ్ గఫార్, ఎంపీవో వెంకటనర్సయ్య విజేతలకు బహుమతులను అందజేశారు.



పెద్దకొడప్‌గల్‌లో..



బిచ్కుందలో..



మద్నూర్‌లో..



నిజాంసాగర్‌లో..



నాగిరెడ్డిపేటలో..



గాంధారిలో..



తాడ్వాయిలో..



సదాశివనగర్‌లో..



బీర్కూర్‌లో..

సంక్షిప్తం

ఉచిత శిక్షణకు 21న పరీక్ష

కామారెడ్డి టౌన్: గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోసం ఎంపిక చేసేందుకు 21న పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు www.tsstudycircle.com.in లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

20 నుంచి క్రీడల్లో శిక్షణ

బాన్సువాడ : బాన్సువాడ మినీ స్టేడియంలో 20వ తేదీ నుంచి సమ్మర్ క్రీడల క్యాంపు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు నరేష్ తెలిపారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచన మేరకు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఖోఖో, అర్చరీ, సెపక్‌తక్రా, బాస్కెట్ బాల్ తదితర క్రీడలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 15 ఏళ్ల లోపు బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 94400 95566 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

నిజాంసాగర్: మండలంలోని గాలీపూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి అదే గ్రామానికి చెందిన తీగల అనుషమ్మకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు.

అనుమతిలేని ఇసుక రవాణాను అరికట్టాలి

బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో అనుమతిలేకుండా తరలిస్తున్న ఇసుకను అడ్డుకోవాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ రాజుకు బీజేపీ మండల అధ్యక్షుడు సాయికిరణ్, మల్యాద్రిరెడ్డి తదితరులు వినతి పత్రం అందజేశారు.

ధ్వజ స్తంభం కోసం విరాళం

మాచారెడ్డి: మండలంలోని పాల్వంచలో మల్లికార్జున స్వామి ఆలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటు కోసం బీజేపీ నియోజకవర్గం ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి రూ. 1.50 లక్షలు విరాళం ఇచ్చారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తేలు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకట్ రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట బాల్ రాజు, మండల అధ్యక్షుడు నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

కామారెడ్డి రూరల్: మండలంలోని ఇస్రోజీవాడిలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటుకు బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి వెంకట రమణారెడ్డి సహకారంతో యాదవులు భూమి పూజ చేశారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

గాంధారి: ఏకలవ్య గురుకుల పాఠశాల ఆవరణలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ఎంపీపీ రాధాబలరామ్ నాయక్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, తహసీల్దార్ గోవర్ధన్, ప్రిన్సిపాల్ అమరసింగ్ ప్రారంభించారు.

మాచారెడ్డి: మండలంలోని అక్కాపూర్‌లో బుధవారం సర్పంచ్ గడ్డం మమత సిమెంట్ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఉప సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు బాల్ చంద్రం, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

మాచారెడ్డి: మండలంలోని పాల్వంచలో మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ నాయక్, నాయకులు లక్ష్మారెడ్డి, నౌసిలాల్, శంకర్, తిరుపతి, భూపతిరెడ్డి, మల్లేశం, నర్సింలు, రవి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.